# శ్రీ & శ్రీమతి





తేజారాణి తిరునగరి

# 1

ప్రారంభానికి ముందు...

*ప్రేమకు అర్థమేమిటి?*

*దాంపత్యానికి నిర్వచనమేమిటి?*

*కన్నీటిని తర్జుమా చేసే యంత్రముందా?విషాదాన్ని మాయం చేసే మంత్రముందా?*

గడిచే కాలాన్ని శిథిలమయ్యే జ్ఞాపకాలను ,పదిలపర్చే చోటెక్కడ?

నాకే అర్థం కానీ ప్రశ్నకు,సమాధానం చెప్పే మనిషెక్కడ?

***

*నగరానికి వణుకు తగ్గలేదు*

*సూర్యుడింకా డ్యూటీ మొదలవ్వలేదు*

*వణికించే చలిలో మార్నింగ్ వాక్ చేసేవాళ్ళతో ఆ గ్రౌండ్ చిత్రకారుడు గీసిన వర్ణచిత్రంలా వుంది.*

కూసింత కూతవేటు దూరంలో...

ట్రాక్ సూట్లో ఓ అమ్మాయి ...

లుంగీ బనియన్ మీద ఓ అబ్బాయి ..

జాగింగ్ చేస్తున్నారు .ఆమె జాగింగ్ చేస్తే,అతను జాగింగ్ చేసినట్టు నటిస్తున్నాడు.

ఆ అమ్మాయి మొహం లో ఫ్రెష్ నెస్ కనిపిస్తుంటే , ఆ అబ్బాయి మాత్రం ఇంకా నిద్ర తాలూకూ మత్తు వదలనట్లు కళ్ళు మూసి తెరుస్తున్నాడు.తన నిద్రను డిస్టర్బ్ చేసినవాళ్లకు మనసులోనే శాపాలు పెడుతున్నాడు.

మధ్యమధ్యలో అతనిని గమనిస్తుందామె .

ఏయ్... చరణ్ ..కమాన్ ...ఆరోగ్యానికి జాగింగ్ ఎంత మంచిదో తెలుసా ...
అంటూ అతన్ని ఎంకరేజ్ చేయాలని విఫల ప్రయత్నం చేస్తుంది .
"చూడు చందనా... ఈ ప్రపంచం లో నాకు తెలిసి ముగ్గురే శాడిస్టులు వున్నారు
.
వాళ్లెవరో తెలుసా "ఆయాసం తో రొప్పుతూ అడిగాడు చరణ్.
*"ఎవరు?" కనుబొమ్మలు ముడివేసి అడిగింది జాగింగ్ చేస్తూనే.*
హిట్లర్... ఈది ఆమీన్...అంటూ ఆగాడు చరణ్ .
"మూడో వ్యక్తి ?" అడిగింది చందన.

**(2)**

*అతని వంకే చూస్తోంది.అతని మోహంలో ఫీలింగ్స్ గ్రాఫిక్స్ లా*
*మారిపోతున్నా యి.*
*కమాన్ మేన్...కక్కు వాష్ట్ ...అంది అతని మొహంలో ఫీలింగ్స్ ని రోబో లా*
*చకచకా చదివేస్తూ....*
" నువ్వు " కసిగా అన్నాడు.
"నేనా ?" పెదవుల మీద చేయి పెట్టుకుని అంది.
"నువ్వు కాకపోతే సన్నీ లియోనా? అంతా నీ వల్లే .నన్ను హాయిగా నిద్ర
పోనివ్వకుండా మార్నింగ్ వాక్ లు , జాగింగ్ లు ,స్కిప్పింగ్ లు
చేయిస్తున్నావు..నా స్వచ్ఛా స్వాతంత్ర్యాలను హరించివేస్తున్నావు..నీ దౌర్జన్యం
డౌన్ డౌన్ ....
చేస్తే నువ్వు చేసావు .నాకీ లంపటం ఎందుకు ? ఉక్రోషంగా అడిగాడు చరణ్ .

"ఆరోగ్యం కోసం ..హెల్త్ ఈజ్ వెల్త్ "నవ్వుతూ అంది.

"ఛా ... నిజమా?" అంటూ "నేను ఈ లుంగీ బనియన్ మీద జాగింగ్ చేస్తుంటే ఊరకుక్కలు గుర్రు మంటూ నా వెంట పడుతున్నాయి తెలుసా "మరింత ఉక్రోషంగా అనాడు .

"పోనీ ట్రాక్ సూట్ వేసుకొని రావొచ్చుగా "

ఒళ్ళు మండింది చరణ్ కి ."రోజు రాత్రి ప్యాంటు; షర్టు పిండి ఆరేసుకొని ఉదయాన్నే చెంబు ఇస్త్రీ చేసుకొని వెళ్తుంటే నీకు నవ్వులాటగా ఉందా ?

"సారీ "అంది నొచ్చుకుంటూ-

"అది సరే కానీ , రేపటినుంచి నాకీ జాగింగ్ నుండి విముక్తి ప్రసాదించు .అన్నట్టు ఇవాళ పది గంటలకు 'తళతళ ' వాషింగ్

పౌడర్ కంపెనీ లో ఇంటర్వ్యు వుంది ఈవెనింగ్ కలుద్దాం , గుడ్ న్యూస్ తో ...అన్నాడు చరణ్.

"ఇంకా ఆరు కూడా కాలేదు , కాసేపాగు చరణ్ "అంది పక్కనే వున్న సిమెంటు బెంచీ మీద కూర్చుంటూ.

"ఆరే ...హమ్మా బాబోయి నేను వెళ్ళాలి "అన్నాడు కంగారుగా చరణ్ .

" అదేంటీ ...?ఆరుకి ...నువ్వు వెళ్ళడానికి సంబంధం ఏమిటి ?"

"ఆరున్నరకు ప్రసాద్ గాడి గర్ల్ ఫ్రెండ్ ఊరెళ్తుందట "

"వెళ్తే ...'

"వెళ్తే ఏంటి... నాకొంప కొల్లేరవుతుంది.ఆ ప్రసాద్ గాడు నా ప్యాంటు వేసుకెళ్తాడు"అన్నాడు కంగారుగా .

"సర్లే ఇవిగో కజ్జికాయలు తింటూ రూంకెళ్ళు ... సాయంత్రం ఆరుగంటలకే ఆఫీస్ నుండి సరాసరి పార్కు కు వచ్చేస్తా "అంటూ అప్పటివరకు పిడికిట్లో దాచిన

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sri+And+Srimati**

* * *